క్లుప్తంగా

ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

ఇచ్చోడ: పత్తి రైతులు తమ ఆధార్ కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని ఇచ్చోడ మార్కెట్ కార్యదర్శి రమేశ్ కోరారు. సోమవారం ఆయన మార్కెట్ కార్యాలయంలో మాట్లాడారు. ఈ ఏడాది సీసీఐ ద్వారా క్వింటల్ పత్తికి రూ. 7020 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. ఆధార్ అనుసంధానం లేని రైతులు పత్తిని కొనుగోలు చేయడం జరగదన్నారు.

ఏఎన్ఎంల ముందుస్తు అరెస్టు

ఇచ్చోడ: చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా పోలీసులు ఏఎన్ఎంలను సోమవారం ముందుస్తు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే పోలీసులతో అరెస్టులు చేసి నిర్బంధించడం సరికాదన్నారు. పద్మ, అహల్య తదితరులున్నారు.

'నాయకుల అనుచరులకే బీసీబంధు'



ఆందోళన చేస్తున్న మహిళలు

బోథ్: నాయకుల అనుచరులకే బీసీబంధు ఇచ్చుకున్నారని సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు మహిళలు ఆందోళన చేపట్టారు. నాయకులు తమకు కావాల్సిన వారికే ఇప్పించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేయలేదన్నారు. ఇల్లు లేని, భూమి లేని పేదలకు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

ఫ్లెక్సీల తొలగింపు



ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఉట్నూర్‌రూరల్: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం జరిగిందని ఉట్నూర్ గ్రామపంచాయతీ ఈవో శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని పాతబస్టాండ్, ఐబీ చౌరస్తాలోని, పాత ఉట్నూర్, ఎక్స్‌రోడ్డు ప్రాంతాల్లోని ఫ్లెక్సీలను తొలగించారు.

బోథ్: బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న ఫ్లెక్సీలు, పోస్టర్లను సిబ్బంది సోమవారం తొలగించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తొలగించడం జరిగిందని అధికారులు తెలిపారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకుల ఫ్లెక్సీలతో పాటు గోడపై అంటించిన ప్రచార పత్రాలను రెవెన్యూ అధికారులు తొలగించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఐ నాగోరావు, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అన్నదానం

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సుదూర మారుమూల ప్రాంతాల నుంచి ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల ఆకలిని తీర్చేందుకు వెడ్మ బొజ్జన్న బువ్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు, ఖయ్యూం, లాజర్, అన్నపూర్ణ, నీలబాయి, ఆత్రం రాహుల భీమన్న, ఇమ్రాన్, దేవానందం, జైవంత్‌రావు, మహేందర్ పాల్గొన్నారు.

సమావేశం విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎస్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించే తెలంగాణ నాన్ ట్రైబల్ ఆర్గనైజేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు భరత్ వాఘ్మరే ఒక ప్రకటనలో కోరారు. సమావేశంలో నాన్ ట్రైబల్ సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

భూమిపూజ

తాంసి: మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ కృష్ణ సంఘం నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గుగ్గిల పోచ్చన్న, జీవన్, వెంకటస్వామి, రమాకాంత్, శ్రీకాంత్, స్వామి, రాఘవేంద్ర ఉన్నారు.

తాంసి: మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ఆయా గ్రామాల సర్పంచులు సోమవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. తాంసి నుంచి బోడ గుట్ట వరకు, వడ్డాడి నుంచి తాంసి మండల కేంద్రానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కృష్ణ, శ్రీనివాస్, అశోక్, షైమీర్, దత్తు, రాజు, భూమయ్య పాల్గొన్నారు.

పేరుకే క్రీడా ప్రాంగణాలు

- నిర్వహణ గాలికి..
- ఏర్పాటు చేయని క్రీడా పరికరాలు
- పట్టించుకోని అధికారులు



ధనోరలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బోర్డు

తాంసి: యువతకు క్రీడలపై ఆసక్తి పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. అయితే క్రీడా ప్రాంగణాలను పంచాయతీ అధికారుల పట్టించుకోకపోవడంతో అస్తవ్యస్తంగా మారాయి. పలు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు సరైన ప్రభుత్వ స్థలాలు లేక ఉన్న స్థలాల్లోనే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. గ్రామానికి దూరంగా ఉండడంతో అటువైపు ఎవరూ పోవడం లేదు. తాంసి మండలంలోని పాలోది గ్రామంలో సరైన స్థలం లేక పంటచేను గట్టుపైన క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో అధికారుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. భీంపూర్ మండలంలోని ధనోర, అర్లి(టి) గ్రామాల్లో సైతం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్లు బోర్డులను మాత్రమే అమర్చారు.

కనీస వసతులు కరువు..

గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిర్వహణ లేక ఉపయోగంలోకి రావడం లేదు. గత సంవత్సరం ఏర్పాటు చేసినా.. సరైన వసతులు, క్రీడా పరికరాలు ఏర్పాటు చేయలేదు. వాలీబాల్, ఖోఖో ఆటలకు సంబంధించి కోర్టులు ఏర్పాటు చేయలేదు. పరికరాలను సైతం అమర్చకుండా వదిలేశారు. క్రీడా ప్రాంగణాల ఆవరణలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. పేరుకు మాత్రమే క్రీడా ప్రాంగణం అనే విధంగా బోర్డులు ఏర్పాటు చేసి వదిలేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతీ పంచాయతీకి స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసింది. వీటి ద్వారా యువకులు ఆటల్లో నైపుణ్యం పెంచుకొనే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకువస్తాం

మండలంలోని అన్ని పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ఆటల కోసం కోర్టులను సైతం ఏర్పాటు చేశాం. ప్రస్తుతం వర్షాల వలన క్రీడా ప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. వాటిని తొలగించి గ్రామాల్లోని యువకుల కోసం అందుబాటులోకి తీసుకోస్తాం.

– భూమయ్య, ఎంపీడీవో తాంసి

కలెక్టర్‌కు లబ్ధిదారుల జాబితా అందజేత



కలెక్టర్‌కు జాబితా అందజేస్తున్న ఎంపీపీ

బోథ్: బోథ్ నియోజకవర్గంలో దళితబంధు, గృహలక్ష్మి, బీసీబంధు, మైనార్టీ పథకాల లబ్ధిదారుల జాబితాను సోమవారం కలెక్టర్ రాహుల్ రాజ్‌కు అందజేసినట్లు ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతం రెడ్డి, భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, శ్రీధర్‌రెడ్డి, మహిపాల్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

బోథ్: మండలంలోని పొచ్చర గ్రామంలో రూ. 6 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు ఎంపీపీ తుల శ్రీనివాస్ సోమవారం భూమిపూజ చేశారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, మహిపాల్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి



వేణుగోపాలచారిని కలిసిన ఐటీడీఏ డైరెక్టర్

బోథ్: బోథ్ మండలంలోని మామిడిగూడ ప్రాజెక్టుకు సంబంధించిన కుడి, ఎడమ కాలువలు కోతకు గురైందని, మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారిని ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న సోమవారం హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. అధికారులు ప్రతిపాదనాలు పంపినా.. నిధులు మంజూరు కావడం లేదన్నారు. ఆదివాసీలు ప్రాజెక్టును నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నారని, వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.

'ఆదివాసీలకు బీజేపీ అన్యాయం చేసింది'



మాట్లాడుతున్న బీఎస్పీనాయకులు

ఇచ్చోడ: ఆదివాసీలను అన్నిరంగాల్లో బీజేపీ అన్యాయానికి గురి చేసిందని బీఎస్పీ బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి మెస్రం జంగుబాబు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో మట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాకు బీజేపీ ఏం చేసిందని అమిత్‌షా జిల్లా పర్యటనకు వస్తున్నారని ప్రశ్నించారు. జీవో నంబర్ 3 రద్దు చేసిన బీజేపీ ఆదివాసీల జీవితాలను చీకటిమయం చేసిందన్నారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, నాయకులు పెగెర్ల అరవింద్, దుర్వ మధు పాల్గొన్నారు.

ఘనంగా శౌర్య దివస్



మాట్లాడుతున్న తుమ్మల కృష్ణ

బేల: మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో మండల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శౌర్య దివస్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. నాయకులు మాట్లాడుతూ.. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో 15రోజుల పాటు గ్రామాల్లో తిరుగుతూ శౌర్య జాగరణ యాత్ర చేపడుతామన్నారు. హిందువుల ఐక్యత, గోమాత రక్షణ, లవ్ జిహాద్ నుంచి హిందువులను కాపాడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు బొండ్ల నారాయణ, కృష్ణ, శ్రీరామ్ శర్మ, ప్రపుల్, ఉప్పల నారాయణ, శివకుమార్, రాము పాల్గొన్నారు.


త్వరలో ఖానాపూర్‌లో పవన్‌కల్యాణ్ పర్యటన



మాట్లాడుతున్న జనసేన నాయకులు

ఇంద్రవెల్లి: ఖానాపూర్ నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ యాత్ర చేపట్టనున్నట్లు పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు నరేంద్ర నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో జనసేన 32 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. జీవో నంబర్ 3ను పునరుద్ధరించి, ఉట్నూర్ కేంద్రంగా గిరిజన యూనివర్సిటీతో పాటు ఎంబీబీఎస్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, శ్రీకాంత్, దేవిదాస్, హనుమంతు, ప్రవీణ్, లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

కాన్షీరాంకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

జైనథ్: మండల కేంద్రంలో బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ నాయకులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు రావుల పొచ్చన్న మాట్లాడుతూ.. కాన్షీరాం ఆలోచనలను, ఆదర్శలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దుమ్మ శ్రీహరి, కార్తీక్, శ్రీకాంత్, శుభం, అరవింద్, నందు, రవి, ప్రమోద్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: కాన్షీరాం 17వ వర్ధంతిని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌక్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదిలాబాద్ నియోజకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అగ్గిమల్ల గణేష్ మహరాజ్ మాట్లాడుతూ.. కాన్షీరాం కలలు కన్న బహుజన రాజ్యాన్ని నిర్మించడమే వారికి నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజీవ్, ప్రతాప్, జయశీల, రాజేశ్వర్, గంగన్న, ఓమన్న, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలివెళ్లిన కార్యకర్తలు

నేరడిగొండ: హైదరాబాద్‌లో జరిగే ఉస్మానియా యూనివర్సిటీ డీఎస్పీ స్టూడెంట్ వింగ్ ఆవిర్భావ సభకు సోమవారం నేరడిగొండ, బోథ్, ఇచ్చోడ మండలాల నుంచి ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కార్యకర్తలు గాజుల శ్రీకాంత్, లక్ష్మణ్, సాయి, మహేష్, అక్షయ్, సుద్దాల లక్ష్మణ్, శశిధర్, అభిలాష్‌కుమార్, ప్రవీణ్, విద్యార్థులు తరలివెళ్లారు.

చెగువేరా వర్ధంతి

ఎదులాపురం: హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుమ్ భవన్‌లో సోమవారం చేగువేరా వర్ధంతి నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళిని పాల్గొని, నివాళులర్పించారు.

చెక్‌డ్యాంకు జలకళ



ఇటీవల కురిసిన వర్షాలతో వాగులు, చెరువులు, చెక్‌డ్యాంలు జలకళతో కనువిందు చేస్తున్నాయి. తాంసి మండలంలోని హస్నాపూర్ వాగుపై ఇటీవల నిర్మించిన చెక్‌డ్యాంపై నుంచి నీరు అలుగు దూకుతూ.. చూపరులను ఆకట్టుకుంటుంది. – తాంసి

ఆర్టీసీ స్థలాన్ని కాపాడాలి



ధర్నా చేస్తున్న నాయకులు

బేల: బేలలోని ఆర్టీసీ స్థలాన్ని కాపాడాలని యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ స్థలం కబ్జాపై అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, నాయకులు వాంఖడే వామన్, గుండవార్ సంజయ్, దేవ్‌తాళే విఠల్, గొడే అవినాష్, ఎండీ అఖిల్, రమేశ్ పటేల్, మడావి చంద్రకాంత్, ఠాక్రే విపిన్ పాల్గొన్నారు.

సీసీఐ పునఃప్రారంభంపై ప్రకటన చేయాలి

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న ప్రేమేందర్

కైలాస్‌నగర్: జిల్లా పర్యటనకు వస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సీసీఐ పునః ప్రారంభంపై ప్రకటన చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వినాయక్ చౌక్ నుంచి తెలంగాణ తల్లి చౌక్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వేణుగంటి ప్రకాష్, అఖిల్ పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఆదిలాబాద్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో రూ. 30 లక్షలతో కంప్యూటర్, స్పోర్ట్స్ పరికరాలు, జిమ్ వసతులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత, కౌన్సిలర్ అశోక్ స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

ఎదులాపురం: పట్టణ పరిధిలోని 18 మంది లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జైనథ్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు అభిషేక్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆరు గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గతంలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలను వివరించారు. అంతకు ముందు శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లూరి రాంరెడ్డి, లస్మన్న యాదవ్, సింగిరెడ్డి రాంరెడ్డి, అల్లూరి అశోక్ రెడ్డి, లింగన్న, రాజన్న, పిడుగు స్వామి, షాబీర్, అశోక్ పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం కల్యాణలక్ష్మి

జైనథ్: నిరుపేదలకు కల్యాణలక్ష్మి వరంలాంటిదని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 52 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, మద్దుల ఊశన్న, సర్పంచులు పాల్గొన్నారు.

'చిత్తశుద్ధి నిరూపించుకోవాలి'



బహిరంగ లేఖను ప్రదర్శిస్తున్న నారాయణ

ఎదులాపురం: జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించే బీజేపీ జనగర్జన సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీసీఐ పునరుద్ధరణ కోసం సానుకూల ప్రకటన చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడరు విజ్జగిరి నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. సీసీఐ పరిశ్రమను పునరుద్ధరిస్తే పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాల లభిస్తాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కడదారపు అశోక్, జిల్లా కార్యదర్శి అల్లకొండ గంగాధర్, లాంటిలే సంతోశ్, బోడకుంట రాజు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎదులాపురం: ఖమ్మం జిల్లాలో ఈనెల 12, 13వ తేదీల్లో నిర్వహించనున్న ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం భవనంలో వాల్ పోస్టర్ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగాలు, ఉపాధి పేరుతో యువతను బీజేపీ, బీఆర్ఎస్‌లు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. యువత మేల్కొని ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని సూచించారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం వినోద్, నాయకులు పాల్గొన్నారు.

'ఆదివాసీలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే'



నినాదాలు చేస్తున్న నాయకులు

బేల: ఆదివాసీలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న మోసం చేస్తున్నారని మండల కొలాం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మడావి గోవింద్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ హాల్‌లో మాట్లాడారు. ఆదివాసీ జేఏసీ సంఘాల నాయకుల పోరాటంతోనే ఏజెన్సీ ప్రాంతంలోని 14 గ్రామాల్లో ఐటీడీఏ గుర్తించి వెనుకబడిన పీవీటీలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. దీన్ని ఎమ్మెల్యే జోగు రామన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్‌లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. ఏజెన్సీ గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాయకులు సిడాం నందకుమార్, కొరంగే సోనేరావు, తుంరం జాలింషావు, జాలింరావుపాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఐకేపీ అధికారులు

ఇంద్రవెల్లి: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని హర్కాపూర్ ఉప సర్పంచ్ రాథోడ్ రాధిక అన్నారు. సోమవారం మండలంలోని హర్కాపూర్ పరిధిలోని మచ్చాపూర్‌లో ఐకేపీ అధికారులతో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వం దసరా కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ యేర్మ మోతిరాం, సిబ్బంది సావిత్రి, కరుణ, దేవిక, విజయబాయి పాల్గొన్నారు.